





గురువారం 9-4-2026 పేజీలు : 6

## ప్రభుత్వ ఉద్యోగుల భర్తలకు

# డబుల్ బెడ్ రూంలు

**-గత ప్రభుత్వంలో అర్హులైన జర్నలిస్టులకు మొండి చెయ్యి**

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;
గత టీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో డబుల్ బెడ్ రూంల కేటాయింపులో అడ్డగోలుగా వ్యవహరించి ఇండ్ల మంజూరీ పథకం లక్ష్యాన్ని నీరుగార్చారు. పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అర్హులైన జర్నలిస్టుల లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం ఇండ్లను ఎంపిక చేయాల్సి ఉండగా ప్రభుత్వ ఉద్యోగుల భర్తలకు మంజూరీ చేసి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. టీఆర్ఎస్ కు చెందిన నారాయణఖేడ్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యేకు అనుకూలంగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు,టిఎస్ఆర్టిసి కండక్టర్ భర్త నవ తెలంగాణ రిపోర్టర్ గా పని చేస్తున్న విశ్వనాథముకు, కేంద్ర ప్రభుత్వ పోస్టల్ శాఖలో పనిచేస్తున్న సూర్య రిపోర్టర్ మాణయ్యకు, రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయురాలు భర్త వార్త రిపోర్టర్ శ్రీనివాస్ కు డబుల్ బెడ్ రూం ఇండ్లను ఇవ్వడం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇలా నిబంధనలు తుంగలో తొక్కి అధికార దుర్వినియోగం చేయడం ఎంతవరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు. పెద్ద శంకరంపేటలోని అర్హులైన లబ్ధిదారుల జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూం లు మొండిచేయి చూపించడం పట్ల సీనియర్ పాత్రికేయులకు నష్టం జరిగిందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది.

మిగతా 3లో...

## విద్యకు,విద్యార్థులకు

# ప్రోత్సాహం ప్రాధాన్యత


**ప్రజావాణితో ప్రజా సమస్యలు పరిష్కారం**

**-దీర్ఘకాలిక భూ సమస్యల పరిష్కారానికి కృషి- తాసిల్దార్ పనితీరుపై మండల ప్రజలు హర్షం**



కొండాపూర్ ప్రజా జ్యోతి :
సంవత్సర క్రితం కొండాపూర్ మండలంలో తాసిల్దార్ బాధ్యతలు స్వీకరించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా దిగ్విజయంగా తన విధులు తాను నిర్వర్తిస్తూ అరుదైన తాసిల్దారుగా గుర్తింపు పొందారు. తాసిల్దార్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి పైలట్ కార్యక్రమంగా కొండాపూర్ మండలాన్ని ఎంచుకుంది. టీజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తొగర్పల్లి గ్రామంలో భూ భారతి కార్యక్రమం ప్రారంభించారు. భూభారతి కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతున్న సందర్భంగా రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్, దామోదర రాజనర్సింహ, కొండాపూర్ మండల కేంద్రంలో భూ సమస్యలు పరిష్కారం అనంతరం ధరణి పోర్టల్తో భూ సమస్యలు పరిష్కారం కాగా రైతులు ఇబ్బంది పడుతున్న సందర్భంగా భూభారతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి రైతుల సమస్యలను పరిష్కారం చేసి రైతులకు మంత్రుల చేతుల మీదుగా పట్టా పత్రాలు అందజేశారు.రైతులతో, ప్రజలతో, అధికారులతో, ప్రజాప్రతినిధులతో, రాజకీయ నాయకులతో, మీడియా మిత్రులతో అందరితో కలిసి సమన్వయంతో భూ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ దిగ్విజయంగా సంవత్సరాన్ని పూర్తి చేసుకున్నారు. ప్రజావాణితో ప్రజా సమస్యల చెక్. ప్రతి సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు రైతుల సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు కొనసాగిస్తున్నారు. రేషన్ షాపులు,మీసేవ కేంద్రాలు

మిగతా 5లో...



# చీకటి పడితే.. ఇసుక 'అక్రమ' జోరు

- నర్సాపూర్ నుంచి కౌడిపల్లికి యథేచ్ఛగా రవాణా
- పోలీసుల నిఘా శూన్యం.. హైవే పెట్రోలింగ్ ఏది
- అధికారుల మౌనంపై స్థానికుల అనుమానాలు

నర్సాపూర్/కౌడిపల్లి ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి): నర్సాపూర్ మండలం నుంచి కౌడిపల్లి ప్రాంతానికి అక్రమ ఇసుక రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. పగలు పద్ధతిగా కనిపించే యంత్రాంగం, చీకటి పడగానే అక్రమార్కులకు రహదారిని సుగమం చేస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మిగతా 3లో...

# కౌడిపల్లి లో ఆర్టిసన్‌ల సమ్మె

**కౌడిపల్లి, ప్రజా జ్యోతి ఏప్రిల్ 8:**
కౌడిపల్లి సెక్షన్ పరిధిలోని ఆర్టిసన్‌లు బుధవారం నిర్వహించిన సమ్మెలో పాల్గొన్నారు.




ఎవాజు-జీూజ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టిన ఈ సమ్మెకు స్థానిక ఆర్టిసన్‌లు పూర్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టిసన్ నాయకులు నాగరాజు, లక్ష్మీనారాయణ, కిష్టాగౌడ్, రవీందర్, వెంకటేష్, మహేష్, వెంకటేశం, మల్లేశం మాట్లాడుతూ, ఈ సమ్మె ఒక్కరోజుకే పరిమితం కాదని స్పష్టం చేశారు. తమను పూర్తిస్థాయిలో కన్వర్షన్ చేయడంతో పాటు ూూూజుదీ సర్వీస్ రూల్స్ అమలు చేసే వరకు సమ్మెను నిరవధికంగా కొనసాగిస్తామని తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చే వరకు ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

# రత్నాపూర్ చెరువుల మరమ్మతులకు వేగం

### - కలెక్టర్‌కు గ్రామ ప్రజల కృతజ్ఞతలు

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 08:** శివ్వంపేట మండలం రత్నాపూర్ గ్రామ పరిధిలోని ఎలక చెరువు మెట్ల వద్ద కట్టా రిపేరు పనులు, అలాగే కోమటి చెరువు కట్ట మధ్యలో ఉన్న నీరు పోయే రంధ్రం మరమ్మతుల కోసం గ్రామ ప్రజల



తరపున సర్పంచ్ ఇటీవల జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ వినతిపై స్పందించిన కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కేవలం వారం రోజుల్లోనే అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పనులను ప్రారంభించడం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని కలిగించింది. సాధారణంగా ఇలాంటి పనులు ఆలస్యమవుతాయని భావించిన ప్రజలు, ఈసారి తక్షణ చర్యలు తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని చెరువులు వ్యవసాయానికి, నీటి అవసరాలకు కీలకంగా ఉండటంతో ఈ మరమ్మతులు త్వరగా పూర్తవడం వల్ల రైతులకు, గ్రామస్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్థానికులు పేర్కొన్నారు. ఇంత వేగంగా స్పందించి పనులు ప్రారంభించేందుకు సహకరించిన కలెక్టర్ కి రత్నాపూర్ గ్రామ ప్రజలు, స్థానిక సర్పంచ్ కండేగారి ఆంజనేయులు, పాలకవర్గం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# పియుసి కమిటీ సమావేశంలో పాల్గొన్న ఖేడ్ ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 8:**
తెలంగాణ శాసనసభలో బుధవారం నిర్వహించిన పబ్లిక్ అండర్‌టేకింగ్ కమిటీ (పియుసి) సమావేశంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. కమిటీ సభ్యుడిగా ఆయన వివిధ ప్రభుత్వ రంగ సంస్థల పనితీరుపై సమగ్రంగా చర్చించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా ప్రభుత్వ రంగ సంస్థల ఆర్థిక నిర్వహణ, ప్రాజెక్టుల అమలు, ప్రజా ప్రయోజనాల పరిరక్షణ వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ రంగ సంస్థలు మరింత పారదర్శకంగా, జవాబుదారీతనంతో పని చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రజల సొమ్ము సమర్థవంతంగా వినియోగం కావడంతో పాటు, సంస్థలు లాభదాయకంగా మారేందుకు అవసరమైన చర్యలను తీసుకోవాలని కమిటీ సభ్యులతో కలిసి చర్చించినట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో పబ్లిక్ అండర్‌టేకింగ్ సంస్థల పాత్ర కీలకమని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలోని పలు శాఖల ఉన్నతాధికారులు, ఇతర ఎమ్మెల్యేలు కూడా పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఉద్యోగుల భర్తలకు డబుల్ బెడ్ రూంలు

### -గత ప్రభుత్వంలో అర్హులైన జర్నలిస్టులకు మొండి చెయ్యి






**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;**
గత టీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో డబుల్ బెడ్ రూంల కేటాయింపులో అడ్డగోలుగా వ్యవహరించి ఇండ్ల మంజూరీ పథకం లక్ష్యాన్ని నీరుగార్చారు. పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అర్హులైన జర్నలిస్టుల లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం ఇండ్లను ఎంపిక చేయాల్సి ఉండగా ప్రభుత్వ ఉద్యోగుల భర్తలకు మంజూరీ చేసి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. టీఆర్ఎస్ కు చెందిన నారాయణఖేడ్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యేకు అనుకూలంగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు, టిఎస్ఆర్టిసి కండక్టర్ భర్త నవ తెలంగాణ రిపోర్టర్ గా పని చేస్తున్న విశ్వనాథముకు, కేంద్ర ప్రభుత్వ పోస్టల్ శాఖలో పనిచేస్తున్న సూర్య రిపోర్టర్ మాణయ్యకు, రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయురాలు భర్త వార్త రిపోర్టర్ శ్రీనివాస్ కు డబుల్ బెడ్ రూం ఇండ్లను ఇవ్వడం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇలా నిబంధనలు తుంగలో తొక్కి అధికార దుర్వినియోగం చేయడం ఎంతవరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు. పెద్ద శంకరంపేటలోని అర్హులైన లబ్ధిదారుల జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూం లు మొండిచేయి చూపించడం పట్ల సీనియర్ పాత్రికేయులకు నష్టం జరిగిందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. గత ప్రభుత్వ హాయంలో అర్హులైన లబ్ధిదారుల జర్నలిస్టులకు ఎంపిక చేయాల్సిన ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారుల జర్నలిస్టులకు ఎంపిక చేయకపోవడం, ప్రభుత్వ ఉద్యోగులకు,టి ఆర్ ఎస్ పార్టీకి అనుకూలంగా పనిచేసినటువంటి ఘనత ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు కేటాయించడం పట్ల ఆగ్రహం వ్యక్తమవుతుంది. ఇకనైనా జిల్లా ఉన్నతాధికారులు పెద్ద శంకరంపేటలో అనర్హులకు కేటాయించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను పరిశీలించి అర్హులైన లబ్ధిదారుల జర్నలిస్టులకు వా

# కౌడిపల్లిలో భారతి అల్ట్రా ఫాస్ట్ సిమెంట్ డీలర్షిప్ ప్రారంభం

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్8:**
కౌడిపల్లి మండల కేంద్రంలో నందిని ట్రేడర్స్‌లో భారతి అల్ట్రా ఫాస్ట్ సిమెంట్ అందుబాటులోకి వచ్చినట్లు ప్రొప్రైటర్ రాగుల భూమయ్య పటేల్ తెలిపారు. బుధవారం జాతీయ రహదారి పక్కన ఉన్న నందిని ట్రేడర్స్‌లో కొత్తగా ఈ సిమెంట్ డీలర్షిప్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఉప సర్పంచ్ శ్వేత మల్లికార్జున్ గౌడ్, కృష్ణ గౌడ్ టీం సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరై సిమెంట్ లోడ్‌ను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాగుల భూమయ్య పటేల్ మాట్లాడుతూ, నందిని ట్రేడర్స్‌లో ఇకపై భారతి అల్ట్రా ఫాస్ట్ సిమెంట్ వినియోగదారులకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. భవన నిర్మాణాలకు నాణ్యత ప్రమాణాలతో కూడిన, నమ్మకమైన సిమెంట్‌గా భారతి సిమెంట్ నిలుస్తుందని అన్నారు. సరసమైన ధరలకు సిమెంట్ విక్రయాలు అందిస్తామని ఆయన




పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లక్ష్మీ శరత్ కుమార్ , దేవేందర్, జిల్లా యువ నాయకులు కౌడా శ్రీనివాస్ గుప్తా, వెంకటేశ్వరరావు మేస్త్రి, రమేష్ గౌడ్, చంద్రం కిషోర్ గౌడ్, తిరుమలేష్, బచ్చలి నాగరాజు, రమేష్, అశోక్ నాయి, రాగుల సురేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# చీకటి పడితే.. ఇసుక 'అక్రమ' జోరు

### - నర్సాపూర్ నుంచి కౌడిపల్లికి యథేచ్ఛగా రవాణా- పోలీసుల నిఘా శూన్యం.. హైవే పెట్రోలింగ్ ఏది

### - అధికారుల మౌనంపై స్థానికుల అనుమానాలు

**నర్సాపూర్/కౌడిపల్లి ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి):**
నర్సాపూర్ మండలం నుంచి కౌడిపల్లి ప్రాంతానికి అక్రమ ఇసుక రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. పగలు పద్ధతిగా కనిపించే యంత్రాంగం, చీకటి పడగానే అక్రమార్కులకు రహదారిని సుగమం చేస్తోందన్న విమర్శలు



వెల్లువెత్తుతున్నాయి. బుధవారం రాత్రి నర్సాపూర్ నుంచి పొరుగునే ఉన్న కౌడిపల్లి మండలం వెంకట్రావుపేట్ గ్రామానికి ఎటువంటి అనుమతులు లేని 'కృత్రిమ ఇసుక' ట్రాక్టర్ యథేచ్ఛగా తరలివెళ్లింది. **అధికారులు వెళ్లగానే.. అక్రమార్కుల ఆట!** సంబంధిత అధికారులు విధులు ముగించుకుని ఇంటికి చేరుకోగానే, ఇసుక అక్రమార్కుల అసలు విధులు మొదలవుతున్నాయి. ప్రతిరోజూ రాత్రి 7 గంటల నుంచి 9 గంటల మధ్య జాతీయ రహదారిపై ఈ దందా జోరుగా సాగుతోంది. నిత్యం రద్దీగా ఉండే జాతీయ రహదారిపై ట్రాక్టర్లు ఎటువంటి భయం లేకుండా వెళ్తున్నా, పోలీసులు పట్టించుకోకపోవడం వెనుక ఆంతర్యమేమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. **వత్తాలేని పెట్రోలింగ్ వాహనాలు..** నిజానికి జాతీయ రహదారిపై నిరంతరం నిఘా ఉంచాల్సిన 'హైవే పెట్రోలింగ్' వాహనాలు అక్రమ రవాణా సాగుతున్న సమయంలో కానరాకుండా పోతున్నాయి. అక్రమార్కులకు వత్తాసు పలికేలా అధికారుల తీరు ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇసుక ఎక్కడి నుంచి వస్తోంది? ఎక్కడికి చేరుతోంది? అన్న విషయంపై స్థానికులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. **పట్టించుకోని యంత్రాంగం..** అక్రమ రవాణాపై స్థానికులు అధికారులకు సమాచారం ఇస్తున్నా, క్షేత్రస్థాయిలో చర్యలు శూన్యం. సమాచారం అందినప్పుడు హడావుడి చేయడం తప్ప, శాశ్వతంగా అడ్డుకట్ట వేయడంలో అధికారులు విఫలమవుతున్నారని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, జాతీయ రహదారిపై నిఘా పెంచి అక్రమ ఇసుక దందాను అరికట్టాలని కోరుతున్నారు.

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగి వెంకటేశంకు ఉత్తమ సేవా అవార్డు

### వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న వెంకటేశం



**అందోలు, ఏప్రిల్08, (ప్రజాజ్యోతి):** జోగిపేట మున్సిపల్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఎలక్ట్రిషన్ గా విధులు నిర్వహిస్తున్న జోగిపేట పట్టణానికి చెందిన ఔట్ సోర్సింగ్ ఎలక్ట్రిషన్ ఉద్యోగి గొర్లకాడి వెంకటేశంకు ఉత్తమ సేవలకు అవార్డు దక్కింది. హైదరాబాద్ రవీంద్రభారతిలో మంగళవారం జరిగిన ప్రజా పరిపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ ఆధ్వర్యంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ అజయ్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కార అవార్డును వెంకటేశం అందుకున్నారు. ఎలక్ట్రిషన్ ఉద్యోగిని అభినందించి ఆరోగ్య శాఖ కమిషనర్ అజయ్ కుమార్ అవార్డును అందించారు. రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య ఆసుపత్రిల్లో 76 మంది ఎలక్ట్రిషన్లు ఔట్ సోర్సింగ్ విధానంలో విధులు నిర్వహిస్తుండగా.. వారిలో జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఎలక్ట్రిషన్ గా విధులు నిర్వహిస్తున్న గొర్లకాడి వెంకటేశం ఏకైక వ్యక్తికి ఉత్తమ అవార్డు రావడం గర్వకారణం. ఈ సందర్భంగా ఔట్ సోర్సింగ్ ఎలక్ట్రిషన్ ఉద్యోగి గొర్లకాడి వెంకటేశం మాట్లాడుతూ.. ఈ ఉత్తమ పురస్కార అవార్డుతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. తాను చేస్తున్న సేవలను గుర్తించి అవార్డు అందించినందుకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు, వైద్య కమిషనర్ అజయ్ కుమార్ కు, విధుల నిర్వహణలో ప్రోత్సహించిన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సౌజన్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని వెంకటేశం అన్నారు.

# సురక్షిత మాతృత్వంతో ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యం

### టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి

### తల్లి--శిశు ఆరోగ్య పరిరక్షణకు సమిష్టి కృషి అవసరం: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య




**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:సంగారెడ్డి,ఏప్రిల్ 08:-** సురక్షిత మాతృత్వంతోనే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న హెల్త్ వీక్ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం మెడికల్ కళాశాల సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో "సేఫ్ మదర్ డే" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు అవసరమైన ఆరోగ్య సేవలపై అవగాహన కల్పించడంతో పాటు ఏఎన్‌సీ చెకప్‌లు మాతృ మరణాల రేటు తగ్గించడం సి-సెక్షన్, హై రిస్క్ గర్భధారణలు, అత్యవసర పరిస్థితులు, పీసీపీఎన్‌డీటీ చట్టం వంటి అంశాలపై డాక్టర్లకు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, తల్లి--బిడ్డల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల వైద్య సదుపాయాలను అందిస్తున్నదన్నారు. గర్భధారణ ప్రారంభం నుంచే క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, రక్తహీనత నివారణకు పోషకాహారం తీసుకోవాలని సూచించారు. పుట్టబోయే శిశువు ఆరోగ్యంగా ఉండేందుకు వైద్యుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. చిన్న వయసులో గర్భధారణ వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశమున్నందున మైనర్ బాలికల వివాహాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, సురక్షిత ప్రసవాలు మరియు తల్లి--శిశు ఆరోగ్య పరిరక్షణకు వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గర్భధారణ సమయంలో సమయానుకూల వైద్య పరీక్షలు, టీకాలు, పోషకాహారం ద్వారా తల్లి మరియు శిశువు ఆరోగ్యాన్ని కాపాడవచ్చన్నారు. సమగ్ర ప్రణాళికతో పనిచేసి మాతృ మరణాల రేటును జీరోకు తీసుకురావడానికి కృషి చేయాలని తెలిపారు. కొత్తగా తల్లులైన మహిళలకు అవసరమైన జాగ్రత్తలపై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఆసుపత్రి స్థాయిలో ఆశా, ఏఎన్ఎంల ద్వారా మండల సమాఖ్య మహిళలకు తల్లి--బిడ్డల సురక్షితంపై వర్క్‌షాప్‌లు నిర్వహించి గర్భిణులకు సమగ్ర సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాతా, శిశు ఆరోగ్య పరిరక్షణ, సురక్షిత ప్రసవాల ప్రాముఖ్యతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సేఫ్ మదర్ హుడ్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వసంత్ రావు, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. మురళీకృష్ణ, డీసీహెచ్ఎస్ డా. కవిత, ప్రోగ్రాం అధికారులు డా.నాగనిర్మల, డా . శశాంక్ , డాక్టర్లు, మెడికల్ ఆఫీసర్లు, గర్భిణీలు పాల్గొన్నారు.




# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని

### డాక్టర్. జేబా ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

**కల్హే ర్. 8.ఏప్రిల్.ఒ(ప్రజా జ్యోతిః**

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఏప్రిల్ 7వ తేదీ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించడం జరిగింది ఆరోగ్య కమిటీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జేబా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విధిగా ఆరోగ్యం. ఎంత మహాభాగ్యమో దానిపై మనం ఎలా ఉండాలని అంశంతో ఈ దినాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. శుచి శుభ్రత. తగు శారీరిక శ్రమ ప్రత్యేక పద్ధతులలో వ్యాయామాలు తిని ఆహారం అలవాట్లపై శ్రద్ధ వంటి అంశాలతో తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అలాగే శుద్ధమైన నీటిని ఎల్లప్పుడూ వాడేటట్లు చూసుకోవాలని ఆమె తెలిపారు..ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న జరుగుతుంది. ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ (వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్) స్థాపనకు గుర్తుగా జరిగే అవగాహన దినం. చరిత్ర1948లో.మొదటి సభ జరిగిన రోజు ఏప్రిల్ 7. 1950 నుంచి ప్రతి సంవత్సరం ఈ దినాన్ని ప్రపంచ ఆరోగ్య దినోత్సవంగా జరుపుకుంటున్నారు. **2026 థీమ్:** "తొగెథెర్ ఫర్ హెల్త్ . స్టాండ్ విత్ సైన్స్ ." ఇది శాస్త్రీయ పద్ధతులు, వన్ హెల్త్ విధానం (మనుషులు, జంతువులు, పర్యావరణం)పై దృష్టి సారిస్తుంది. **ముఖ్య అంశాలు:**ప్రతి సంవత్సరం ఒక ప్రధాన ఆరోగ్య అంశంపై అవగాహన పెంచడం. ఆరోగ్య సేవలు, పోషకాహారం, శుభ్రత, మానసిక ఆరోగ్యంపై దృష్టి. ప్రపంచవ్యాప్తంగా కార్యక్రమాలు, ఉచిత తపాసులు, జాగృతి అభియానాలుప్రధాన కార్యక్రమాలుఉచిత ఆరోగ్య తపాసులు, రక్తదాన శిబిరాలు, శిబిరాలు నిర్వహణ. ఆయుష్ విధానాలు (ఆయుర్వేదం, యోగా, యోగా సెషన్లు) ప్రదర్శనలు, జాగృతి సందేశాలు. డిజిటల్ హెల్త్, వన్ హెల్త్ విధానంపై సెమినార్లు, వెబినార్లు. ప్రభుత్వ భాగస్వామ్యంఆరోగ్య మంత్రిత్వ శాఖ, స్థానిక ప్రభుత్వాలు " ప్రకారం శాస్త్రీయ ఆరోగ్య అవగాహన పెంచుతాయి. రాష్ట్రాల్లో పోస్టర్లు, మీడియా క్యాంపెయిన్లు, స్కూళ్లలో కార్యక్రమాలు నడుస్తాయి. ?. ప్రతి ప్రతి ఒక్కరు విధిగా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే ముఖ్య ఉద్దేశం చిన్న పెద్ద ముసలి..అనే భేదం లేకుండా తమ తమ ఆరోగ్యాలను ఎవరికి వారే కాపాడుకోవాలని అలాగే ప్రకృతిని కలుషితం కాకుండా కాలుష్య నివారణ భాగము అందరూ చెట్లను నాటడం తమ విధిగా భావించి చెట్లను నాటించాలి. భావితరాలకు దిక్సూచిగా మనం నిలవాలని మన ఆరోగ్యమే మహాభాగ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ చిలుక మాణిక్యం మరియు సౌమ్య. సంధ్యారాణి. రాములు. ఏఎన్ఎం బాలమణి స్థానిక సిబ్బంది స్టాఫ్ నర్స్ తదితరులు పాల్గొని నిర్వహించిన ర్యాలీలో పాల్గొనడం జరిగింది.




# మహిళలకు ఉచిత టైలరింగ్క

# ' కొరకు అందించడానికి ముందుంటుంది.

### గ్రామ స్వరాజ్య సంస్థ. కోఆర్డినేటర్ మహదేవ్ పాటిల్

**కల్హే ర్. 8.ఏప్రిల్. ప్రజా జ్యోతి :**

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ మండలంలోని మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ ఇచ్చేందుకు సహకరించాలని గ్రామ స్వరాజ్య సంస్థ కో ఆర్డినేటర్ మహదేవ్ పాటిల్ కోరారు. మంగళవారం ఐకేపీ ఏపీఎం వంశీకృష్ణతో సమావేశమయ్యారు. 30 రోజుల శిక్షణ అనంతరం ధ్రువపత్రాలు, 50 శాతం సబ్సిడీతో కుట్టు మిషన్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మహిళల ఉపాధికి ఎంతో దోహదపడుతుందని, దీనిని ఎంఎస్ సమావేశంలో వివరిస్తామని ఏపీఎం పేర్కొన్నారు. ఇందులో అమీనా, మహానంద పాల్గొన్నారు.



# ఆసియాలోని అతిపెద్ద పారిశ్రామిక



**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :**
ఆసియాలోని అతిపెద్ద పారిశ్రామిక వాడగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని పరిశ్రమల సిఎస్ఆర్ నిధులను స్థానిక అభివృద్ధి పనుల కోసం కేటాయించాలని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ ప్రావిణ్యకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. పచ్చటి పొలాలు.. మూడు పంటలు పండే భూములు.. స్వచ్ఛమైన గాలి.. అందమైన తమ పల్లెల పరిధిలో అభివృద్ధి కోసం నూతన పరిశ్రమలు ఏర్పాటు అయితే తమ గ్రామాలు అభివృద్ధి చెందడంతో పాటు స్థానికంగా ఉపాధి లభిస్తుందన్న కొంగత్త ఆశలతో పటాన్చెరు నియోజకవర్గ ప్రజలు 70వ దశకంలో పరిశ్రమల ఏర్పాటునకు స్వాగతం పలికారు అన్నారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఇస్నాపూర్, పాశమైలారం, పటాన్చెరు, జిన్నారం మండల పరిధిలోని గడ్డపోతారం, కాజీపల్లి, కిష్టాయపల్లి, బొల్లారం, గుమ్మడిదల మండల పరిధిలోని బొంతపల్లి, గుమ్మడిదల, అమీన్పూర్ మండల పరిధిలోని సుల్తాన్పూర్, గండి గూడెం, దయరా గ్రామాల పరిధిలో వివిధ రంగాలకు చెందిన పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. ప్రధానంగా బల్క్ డ్రగ్స్ పరిశ్రమలతో పాటు కెమికల్స్, మెడిసిన్స్, పెస్టిసైడ్స్ కంపెనీలు ఏర్పాటయ్యాయని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గ కాలుష్య పరిస్థితులపై సుప్రీంకోర్టు సైతం జస్టిస్ మిగతా కమిషన్ ఏర్పాటు చేసి.. ప్రత్యేక నివేదిక తప్పించుకుంది. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ రంగరాజన్ సైతం స్వయంగా నియోజకవర్గంలో పర్యటించి కాలుష్య పరిస్థితులను తెలుసుకున్నారని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 2016లో చెన్నైలోని జాతీయ హరిత ట్రిబ్యునల్ కాలుష్య నివారణ అంశంపై కీలక ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. కాలుష్యం మూలంగా వ్యాధులకు గురవుతున్న ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రితో పాటు.. ఇస్నాపూర్ పెద్ద చెరువు, గండిగూడెం, ఆసాని కుంట, కిష్టారెడ్డిపేట చెరువుల పరిధిలో సీవరేజ్ ట్రీట్మెంట్ సైతం ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని బల్క్ డ్రగ్స్ పరిశ్రమలు ప్రతి సంవత్సరం తమ లాభాల్లో 0.5 శాతం డబ్బులు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోని ప్రత్యేక అకౌంట్లో జమ చేసి.. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్వహణకు ఆదేశాలు సైతం జారీ చేసిందన్నారు. 2023లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ పరిశ్రమలు అందిస్తున్న సిఎస్ఆర్ నిధులను స్థానికంగా ఖర్చు చేయకుండా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారని వివరించారు. నీళ్లు నిధులు నియామకాలు అన్న అంశంతో ఏర్పాటైన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో.. స్థానిక నిధులు స్థానికంగా ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి రోజు కాలుష్య జలాలు.. విష వాయువులతో జీవనం కొనసాగిస్తున్న పటాన్చెరు నియోజకవర్గ ప్రజలకు పరిశ్రమలు అందిస్తున్న సిఎస్ఆర్ నిధుల ద్వారా వివిధ అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామన్నారు. గత రెండున్నర సంవత్సరాలుగా సిఎస్ఆర్ నిధులు లేకపోవడం మూలంగా అభివృద్ధి కుంటూ పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై ప్రభుత్వం వెంటనే స్పందించి పటాన్చెరు నియోజకవర్గం నుండి చెల్లిస్తున్న సిఎస్ఆర్ నిధులను స్థానికంగా ఖర్చు పెట్టాలని లేని పక్షంలో ప్రజల నిరసనను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, దశరథ్ రెడ్డి, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కిసాన్ క్రెడిట్ కార్డు : రైతులకు లాభం లేక నష్టమా. కావాల్సిన అర్హతలు ఏమిటి

**- పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. తక్కువ వడ్డీ ఎక్కువ లాభం**







**కల్హే ర్. 8.ఏప్రిల్. ప్రజా జ్యోతి :**
సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన లో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో స్థానిక ఫీల్డ్ ఆఫీసర్ తో సంప్రదించి కిసాన్ క్రెడిట్ కార్డు యొక్క లాభనష్టాలపై ప్రజా జ్యోతి ప్రతినిధి రైతులకు లాభాలేంటి దాని వలన ఉపయోగాలు ఏమైనా లాభనష్టాలు రైతులకు వర్తించే కనీస వడ్డీ ఎంత సకాలంలో చెల్లించిన రైతులకు తిరిగివడ్డీ వస్తుందా వంటి అంశాలపై ప్రజాజ్యోతి ప్రతినిధి చర్చించడం జరిగింది. స్పందిస్తూ రైతులకు కిసాన్ క్రెడిట్ వలన చాలా ఉపయోగాలు ఉన్నాయి అని వివరించారు.కే.కే.సీ.స్కీమ్ అంటే ఏమిటి ఇది ఎలా పొందాలి, దాని ద్వారా కలిగే ప్రయోజనాలుజజ ఫార్మర్ లోన్ స్కీమ్స్ । రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది పీఎం కిసాన్ యోజన కింద రూ.6 వేలు అందిస్తుంది. అదే విధంగా గతంలో కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం 1998-99 సంవత్సరంలో ఎక్కువ డాక్యుమెంట్స్ అవసరం లేకుండా, రైతులను బ్యాంకింగ్ వ్యవస్థతో అనుసంధానించడం ద్వారా వారికి సకాలంలో లోన్ అందించడమే దీని లక్ష్యం. సకాలంలో లోన్స్ అందించడంలో ఈ స్కీమ్ వారికి ఎంతో మేలు చేస్తోంది.తక్కువ వడ్డీ రేటు, సులభమైన ప్రక్రియ కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో కిసాన్ క్రెడిట్ కార్డ్ వినియోగం వేగంగా పెరిగింది. దీని ద్వారా రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, పశుపోషణతో పాటు ఇతర వ్యవసాయ పనుల కోసం కూడా ఆర్థిక సాయం పొందవచ్చు. ఈ కిసాన్ క్రెడిట్ కార్డ్ ఎలా పొందాలో, దీనికి ఏయే డాక్యుమెంట్స్ అవసరమో తెలుసుకుంటే రైతులకు ప్రయోజనకరంగా ఉంటుంది.**కిసాన్ క్రెడిట్ కార్డ్ స్కీమ్ అంటే ఏమిటః**కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకాన్ని 1998-99 లో ప్రభుత్వం ప్రారంభించింది. ఎక్కువ పేపర్ వర్క్, ఎక్కువ డాక్యుమెంటేషన్ లేకుండానే రైతులను బ్యాంకింగ్ వ్యవస్థతో అనుసంధానిస్తూ, వారికి సకాలంలో లోన్స్ అందించడమే దీని ఉద్దేశ్యం. ఈ స్కీమ్ కింద రైతులకు స్వల్పకాలిక రుణాలు (రాష్ట్రశీఠ్ వతీఎ శ్రీశ్మీఅం) ఇస్తారు. వీటిని రైతులు వ్యవసాయం, ఇతర ఖర్చుల కోసం ఉపయోగించుకోవచ్చు.**కిసాన్ క్రెడిట్ కార్డ్ ఎలా పొందాలిః**కిసాన్ క్రెడిట్ కార్డ్ పొందడానికి రైతులు తమ సమీపంలోని బ్యాంకుకు వెళ్లాలి. అక్కడ ఖజజ కోసం అప్లికేషన్ ఫాం నింపాలి. తర్వాత అవసరమైన డాక్యుమెంట్లను జతచేసి బ్యాంకులో సబ్మిట్ చేయాలి. ఆ తర్వాత బ్యాంకు అధికారులు దరఖాస్తును, డాక్యుమెంట్లను పరిశీలిస్తారు. అలాగే రైతు భూమి, ఆదాయానికి సంబంధించిన వివరాలను నిర్ధారించుకుంటారు. అన్ని వివరాలు సరిగ్గా ఉన్నాయని నిర్ధారించుకున్న తర్వాత, బ్యాంకు రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డ్ (ఖఱఖఅ జతీవసఱ్ ఝుతీస) జారీ చేస్తుంది. దీని ద్వారా నిర్ణీత పరిమితి వరకు రుణం తీసుకోవచ్చు.**అవసరమైన డాక్యుమెంట్స్ః**కిసాన్ క్రెడిట్ కార్డ్ పొందడానికి కొన్ని డాక్యుమెంట్లు కావాలి.గుర్తింపు కార్డు: ఆధార్ కార్డ్, ఓటర్ ఐడి, పాన్ కార్డ్ లేదా డ్రైవింగ్ లైసెన్స్.అడ్రస్ ప్రూఫ్: అడ్రస్ నిర్ధారించే డాక్యుమెంట్స్, పుట్టిన తేదీ సర్టిఫికెట్భూమి పత్రాలు: పట్టాదారు పాస్ బుక్, ఖస్రా- ఖతౌనీ లేదా భూమికి సంబంధించిన రశీదులు సబ్మిట్ చేయాలి.ఇతర వివరాలు: బ్యాంకు అకౌంట్ వివరాలు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, సంతకం చేసిన అప్లికేషన్ ఫారమ్.బ్యాంకులో డాక్యుమెంట్స్ సమర్పించేటప్పుడు వాటి జిరాక్స్ స్పష్టంగా ఉండాలి. అవసరమైతే ఒరిజినల్ పత్రాలను కూడా వెంట తీసుకెళ్లండి.**ఎవరు దరఖాస్తు చేసుకోవచ్చుః**వ్యక్తిగత రైతులు.ఉమ్మడి రైతులు.కౌలు రైతులు.**వాటాదారులు, వ్యవసాయానికి సంబంధించిన ఇతర వ్యక్తులు.**వ్యవసాయ పనులతో సంబంధం ఉన్న ఎవరైనా కిసాన్ క్రిడిట్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా రైతులకు చాలా తక్కువ వడ్డీకే లోన్స్ వస్తాయి. ప్రభుత్వం ఆ వడ్డీపై సబ్సిడీ కూడా ఇస్తుంది. దీనివల్ల రైతన్నకు మరింత ప్రయోజనం కలుగుతుంది. రైతులకు ఏటీఎం (ూువీ) వంటి సదుపాయం ఉన్న కార్డ్ ఇస్తారు. దీంతో వారు అవసరమైనప్పుడు క్యాష్ తీసుకోవచ్చు. కొన్ని సందర్భాల్లో బీమా కవరేజ్ కూడా లభిస్తుంది. దీనిద్వారా ప్రమాదకర పరిస్థితుల్లో వారికి ఆర్థిక సహాయం అందుతుంది.ప్రారంభించింది.. రైతులకు ముఖ్య గమనిక ఏమనగా సకాలంలో తీసుకున్న పంట రుణాలను పంట కాలం రెన్యువల్ చేసుకోవడం శుభదాయకం. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం నుంచి వర్తించే వడ్డీ ఒక మినహాయింపుకు పూర్తి అర్హత ఉంటుంది. ఫసల్ బీమా ఏదైనా జరగరానిది రైతుకు సంభవిస్తే రాష్ట్ర ప్రభుత్వం తర్వాత మరి కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే బీమా త్వరగా పొందడానికి ఆస్కారం ఉంటుంది.




# లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కు పంపిణీ చేసిన

**డిసిసి ప్రధాన కార్యదర్శి పి చంద్రశేఖర్ రెడ్డి**



**కల్హే ర్. 8.ప్రజా జ్యోతిః**
సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ మండలం లోని అల్లిఖాన్ పల్లి కి చెందిన రామావత్ సంగీత బాల్కి మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కును. డిసిసి ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో అందజేశారు. ఈ సందర్భంగా పి చంద్రశేఖర రెడ్డి .మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం అమ్మాయిల పెళ్లిళ్లకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి తో ఆదుకుంటుందని. పేద కుటుంబాల్లో పెళ్లిళ్ల కోసం ప్రభుత్వం అందిస్తున్న ఈ సాయం ఒక వరమని కొనియాడారు. అర్హులందరూ ఈ పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు మంధ శోభన్ ప్రజా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంవత్సర కాలంలో తాసిల్దార్ అశోక్ సేవలు భేష్

**-విద్యకు,విద్యార్థులకు ప్రోత్సాహం.ప్రాధాన్యత- ప్రజావాణితో ప్రజ సమస్యలు పరిష్కారం**

**-దీర్ఘకాలిక భూ సమస్యల పరిష్కారానికి కృషి- తాసిల్దార్ పనితీరుపై మండల ప్రజలు హర్షం**





**కొండాపూర్ ప్రజా జ్యోతి :**
సంవత్సర క్రితం కొండాపూర్ మండలంలో తాసిల్దార్ బాధ్యతలు స్వీకరించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా దిగ్విజయంగా తన విధులు తాను నిర్వర్తిస్తూ అరుదైన తాసిల్దారుగా గుర్తింపు పొందారు. తాసిల్దార్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి పైలట్ కార్యక్రమంగా కొండాపూర్ మండలాన్ని ఎంచుకుంది. టీజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తోగర్పల్లి గ్రామంలో భూ భారతి కార్యక్రమం ప్రారంభించారు. భూభారతి కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతున్న సందర్భంగా రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్, దామోదర రాజనర్సింహ, కొండాపూర్ మండల కేంద్రంలో భూ సమస్యలు పరిష్కారం అనంతరం ధరణి పోర్టల్తో భూ సమస్యలు పరిష్కారం కాగా రైతులు ఇబ్బంది పడుతున్న సందర్భంగా భూభారతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి రైతుల సమస్యలను పరిష్కారం చేసి రైతులకు మంత్రుల చేతుల మీదుగా పట్టా పత్రాలు అందజేశారు.రైతులతో, ప్రజలతో, అధికారులతో, ప్రజాప్రతినిధులతో, రాజకీయ నాయకులతో, మీడియా మిత్రులతో అందరితో కలిసి సమన్వయంతో భూ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ దిగ్విజయంగా సంవత్సరాన్ని పూర్తి చేసుకున్నారు. **ప్రజావాణితో ప్రజా సమస్యల చెక్.** ప్రతి సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వచ్చిన సమస్యలను




ఎప్పటికప్పుడు రైతుల సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు కొనసాగిస్తున్నారు. **రేషన్ షాపులు,మీసేవ కేంద్రాలు ఆకస్మిక తనిఖీలు.ప్రభుత్వ విద్యకు,విద్యార్థులకు ప్రోత్సాహం.ప్రాధాన్యత** సమయం తీసుకుని రేషన్ షాపుల తనిఖీలు మధ్యాహ్న ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాలు తనిఖీ విద్యార్థులతో కలిసి సహపంకి భోజనాలు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచన విద్యకు ప్రాధాన్యతిస్తూ ప్రభుత్వ విద్యార్థులకు తనకు తోచిన సహాయంగా పరీక్షా సమయాలలో విద్యార్థులకు పుస్తకాలు,ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు అందజేస్తూ సేవా కార్యక్రమాలు చేశారు. కొండాపూర్ మండలంలో ప్రజలతో ,అధికారులతో ప్రజా సమస్యలు పరిష్కరించడంలో నెంబర్వన్ తాసిల్దారుగా గుర్తింపు పొందారు. ప్రభుత్వం చేపడుతున్న భూ కార్యక్రమాలను అధికారులతో ప్రజా ప్రతినిధుల సహకారంతో ప్రజలకు, రైతులకు మేలయ్యే విధంగా సేవలందిస్తూ మండలంలో మంచి పేరు తెచ్చుకున్నారు. సంవత్సర కాలంలో దిగ్విజయంగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఇలాంటి తాసిల్దారు మండలంలో ఉంటే ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం అవుతాయని ప్రజలు రైతులు హర్షిస్తున్నారు. **కొండాపూర్ ప్రజా జ్యోతి రిపోర్టర్ శేఖర్**





# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

**- నెక్సస్ కరస్పాండెంట్ నరేష్ చారి**

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 8:**
విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని నెక్సస్ కరస్పాండెంట్ నరేష్ చారి అన్నారు. కె.ఎల్.ఆర్ ట్రస్ట్ సౌజన్యంతో, న్యూ ఏజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ పట్టణంలోని నెక్సస్ టెక్నో స్కూల్లో బుధవారం విద్యార్థుల కోసం వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ మాట్లాడుతూ..భవిష్యత్తు నాయకులను తీర్చిదిద్దడంలో వ్యక్తిత్వ వికాస శిక్షణలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జీవిత లక్ష్య నిర్దేశం, జీవన నైపుణ్యాలు, నైతిక విలువలు, కమ్యూనికేషన్




నైపుణ్యాలు, మానసిక వికాసం వంటి అంశాలపై సమగ్ర శిక్షణ అందించారు. ముఖ్యంగా స్ట్రెస్, టెన్షన్, ఆంగ్జైటీ నియంత్రణతో పాటు ఏకాగ్రత (కాన్సంట్రేషన్) పెంపొందించుకునే పద్ధతులపై ట్రైనర్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ కిషన్, ప్రిన్సిపాల్ నిర్మల, ఉపాధ్యాయులు, ట్రైనర్లుగా మోటివేషనల్ స్పీకర్ నవీన్ కుమార్, లైఫ్ స్కిల్స్ ట్రైనర్ శ్రవణ్, క్లినికల్ సైకాలజిస్ట్ ఐ. మనోజ్ కుమార్ విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు.

# పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

**-ఇందిరమ్మ ఇంటికి ప్రారంభోత్సవం సందర్భంగా సర్పంచ్ సునీత మహిపాల్**



**అందోలు, ఏప్రిల్08, (ప్రజాజ్యోతి):**
పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేద ప్రజలు సంతోషంగా ఉన్నారని సర్పంచ్ సునీత మహిపాల్ అన్నారు. మండల పరిధిలోని కన్సాన్ పల్లిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు ఆశం లక్ష్మీ రవి దంపతులు గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ సునీత మహిపాల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి వెంకటరెడ్డి మొరబోయిన కృష్ణ లతో కలిసి రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సునీత మహిపాల్, పార్టీ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పేదల ప్రభుత్వమని అనాదిగా పేదల పక్షపాతిగా ఉండడమే కాంగ్రెస్ పార్టీకి తెలుసని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలు ఆత్మగౌరవంతో బతకాలని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించిందని, అందులో భాగంగా లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం కోసం వివిధ దశల్లో ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేస్తుందన్నారు. గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో నానా హంగామా చేసి ఏ ఒక్క గ్రామంలో ఒక్కరికి కూడా ఇండ్లు అందించలేక పోయిందని ఎద్దేవా చేశారు. కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొనసాగుతోందని మొదటి విడతలో ప్రారంభమైన ఇండ్ల నిర్మాణం చివరి దశలో ఉందని ఆయా లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం కోసం పొందిన ఆర్థిక సహాయంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు గ్రామంలో నూతనంగా నిర్మించబడిన అంశం లక్ష్మి రవి దంపతులు ఇందిరమ్మ ఇంటి నిర్మాణ ప్రారంభోత్సవం చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి వెంకటరెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తెనుగు ప్రవీణ్, పార్టీ నాయకులు కృష్ణ, మాజీ ఎంపిటీసి బాలయ్య, వీరేశం, బాలరాజ్, ఉప సర్పంచ్ పెంటయ్య, వార్డు మెంబర్లు, కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతో సొంతింటి కల సహకారం అయింది: లబ్ధిదారు ఆశం లక్ష్మీ రవి కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతో సొంతింటి కల సహకారమైందని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి గారు ఆశం లక్ష్మీ రవి దంపతులు అన్నారు. గృహప్రవేశ వేడుకకు వచ్చిన నాయకులను ఉద్దేశించి లబ్ధిదారు ఆశయం లక్ష్మీ రవి దంపతులు మాట్లాడుతూ.. ఇంటి నిర్మాణంలో ప్రభుత్వం అందించిన ఐదు లక్షల ఆర్థిక సహాయం తమకు ఎంతో ఉపయోగ పడిందని, ఎటువంటి మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలలో డబ్బులు జమ కావడం హర్షించదగ్గ విషయం అన్నారు. ప్రభుత్వ సహకారంతో తమ సొంత ఇంటి కల సహకారం అయిందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్నారు.



# విద్యార్థులు పరీక్షలకు సిద్ధం కావాలి: జడ్జి




**కొండాపూర్ ప్రజా జ్యోతి :**
విద్యార్థులు ధైర్యంగా పరీక్షలకు సిద్ధం కావాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి సౌజన్య అన్నారు. కొండాపూర్ మండలం గిర్మాపూర్ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలని చెప్పారు. చదువుకుంటే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని పేర్కొన్నారు.

## స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీలు చేయాలి

**-- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :**
సంగారెడ్డి, ఏప్రిల్ 8:- జిల్లాలో ఆయా ప్రాంతాల్లో కొనసాగుతున్న స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. నిబంధనలు అతిక్రమిస్తూ చట్టాన్ని ఉల్లంఘించే సెంటర్లపై చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన గర్భస్థ పూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం (గ్రాజ ఁ ాచీఙు ాాళ్, 1994 మరియు నిబంధనలు 1996) అమలుపై జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని స్కానింగ్ సెంటర్లకు రిజిస్ట్రేషన్ మరియు రీన్యూవల్ ప్రక్రియలను అన్ని నిబంధనలు పాటించే అర్హత కలిగిన కేంద్రాలకు మాత్రమే ఇవ్వాలని ఆదేశించారు. గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ చేసిన తర్వాత పుట్టబోయే శిశువు లింగాన్ని వెల్లడించడం పూర్తిగా నిషేధితమని, అలాంటి చర్యలు చేపట్టిన వారిపై పీసీ అండ్ పీఎన్‌డీటీ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.లింగ నిర్ధారణ, భ్రూణహత్యలను ప్రోత్సహించిన వారు, సహకరించిన వారిపై చట్ట ప్రకారం జైలు శిక్షతో పాటు జరిమానాలు విధించడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాలు తమ రికార్డులు, నివేదికలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, వాటిని సంబంధిత వైద్యాధికారులు పరిశీలించాలని తెలిపారు. నమోదైన కేసులను విభాగాలవారీగా వర్గీకరించి, కారణాలతో సహా సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.లింగ నిర్ధారణ స్కానింగ్‌లు జరగకుండా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించాలని, నిబంధనలు అతిక్రమించిన మైనర్/ మేజర్ ఉల్లంఘనలపై తక్షణమే నోటీసులు జారీ చేయాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ బి. సౌజన్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వసంత్ రావు, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. మురళీకృష్ణ, ఎంసిహెచ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డా. నాగ నిర్మల, డా. శశాంక్, మెడికల్ నిపుణులు, పోలీస్ శాఖ అధికారులు మరియు ఇతర సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# కరెంటు ఉద్యోగుల పొట్ట గొడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-ప్రాణాలకు తెగించి పనిచేసే ఉద్యోగులకు అదనపు అలవెన్సులు ఇవ్వాలి**

**-కరెంటు ఉద్యోగుల హక్కులను హరించడం సరికాదు**

**-కెసిఆర్ ప్రభుత్వంలో కరెంటు ఉద్యోగులకు దక్కిన గౌరవం కాంగ్రెస్ ప్రభుత్వంలో లేదు**

**-విద్యుత్ ఉద్యోగుల సమ్మెలో పాల్గొన్న ట్రేడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి**



**అందోలు, ఏప్రిల్08, (ప్రజాజ్యోతి):**
ప్రజా ప్రభుత్వం అని ప్రగల్బాలు పలికే కాంగ్రెస్ ప్రభుత్వం రాత్రి పగలు అనే తేడా లేకుండా కష్టపడే కరెంటు ఉద్యోగుల పొట్ట కొడుతోందని ట్రేడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి అన్నారు. జోగిపేట డివిజన్ కార్యాలయం ఎదుట జరుగుతున్న ఆర్టిజన్ కార్మికుల సమ్మెకు మద్దతు తెలుపుతూ ట్రేడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి విద్యుత్ ఉద్యోగుల దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు విద్యుత్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల నుద్దేశించి మాట్లాడుతూ.. గతంలో కెసిఆర్ ప్రభుత్వంలో ఆర్టిజన్ కార్మికులకు సరైన గౌరవం దక్కిందని, వారి శ్రమను గుర్తించి ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను ఒకే గొడుగు కిందికి తీసుకువచ్చే ప్రయత్నం గత ప్రభుత్వంలో జరిగిందన్నారు. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు ఉద్యోగులు పొందాల్సిన హక్కులకు బదులు అవమానాలు పొందుతున్నారని ఎద్దేవా చేశారు. విద్యుత్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును తీవ్రంగా ఖండించారు. రాత్రి పగలు అనే బేదం లేకుండా 24 గంటలు తమ విధుల పట్ల అప్రమత్తతో ఉండే నిరంతర శ్రామికులైన ఆర్టిజన్ ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విద్యుత్ ఉద్యోగులు పనులు చేస్తూ విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూస్తారన్నారు. పలు సందర్భాల్లో ఆర్టిజన్ సోదరులు కరెంట్ షాక్ తగిలి ప్రాణాలు కూడా కోల్పోయిన సందర్భాలు ఉన్నాయన్నారు. విద్యుత్ ఉద్యోగులు గొంతెమ్మ కోరికలు కోరడం లేదని, తమకు దక్కాల్సిన న్యాయపరమైన డిమాండ్ల కోసమే వారు పోరాడుతున్నారని అన్నారు. అందుకే ఆర్టిజన్ ఉద్యోగ సోదరుల సమ్మెకు తాను మద్దతు తెలిపేందుకు వచ్చినట్లు తెలిపారు. విద్యుత్ ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లకు ప్రభుత్వం అంగీకరించకుంటే ప్రత్యక్ష పోరాటంలో విద్యుత్ ఉద్యోగుల పక్షాన తాము కూడా పాల్గొని ఈ ప్రభుత్వపు మెడలు వంచుతామని హెచ్చరించారు.



# ఈ నెల 19న కుల రహిత సమానత్వ సాంస్కృతిక ఉత్సవాలు -విజయవంతం చేయాలని కెవిపిఎస్ పిలుపు




**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 8:**
కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో ఈనెల 19న సంగారెడ్డి పట్టణంలో నిర్వహించనున్న కుల రహిత సమానత్వ సాంస్కృతిక ఉత్సవాలను విజయవంతం చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి. అశోక్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానికంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవనం వద్ద కేవీపీఎస్, ప్రజా సంఘాల నాయకులు కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి. అశోక్ మాట్లాడుతూ.. ఏప్రిల్ నెల మహనీయుల జ్ఞాపకాల నెలగా నిలుస్తుందని తెలిపారు. మహాత్మ జ్యోతిబా పూలే కుల వివక్ష, అంటరానితనం నిర్మూలన కోసం పోరాడిన గొప్ప సామాజిక సంస్కర్త అని, విద్య ద్వారా సమాజ మార్పు సాధ్యమని ఆయన చూపించారని పేర్కొన్నారు. అలాగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కుల అసమానతల నిర్మూలన కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని కొనియాడారు. వారి ఆశయాలను సాధించేందుకు సమాజంలో కుల రహిత భావన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.సంగారెడ్డి లో జరగనున్న ఈ ఉత్సవాల్లో మేధావులు, సామాజిక ఉద్యమ నాయకులు పాల్గొని మహనీయుల త్యాగాలు, పోరాటాలపై ఉపన్యాసాలు ఇవ్వనున్నారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించబడతాయని తెలిపారు. జిల్లాలోని ప్రజా సంఘాల నాయకులు, మేధావులు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కన్నీరాం, అర్జున్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సిములు, సహాయ కార్యదర్శి గణపతి, సీఐటీయూ ఏరియా కార్యదర్శి ఎన్. రమేష్, సామాజిక నాయకులు రఘు, శివనంద్, మోహన్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.